




# INTERSTATE DRUG PEDDLING RACKET BUSTED

**(Capital Information)**

**Hyderabad,** Jan 17 : On 16-01-2025, evening hours, the sleuths of the Special Operations Team (SOT), LB Nagar Zone, Rachakonda, in coordination with the Neredmet Police, apprehended two interstate drug peddlers involved in the illegal trafficking and distribution of Heroin.

Seized Property : 1. Heroin - (190) Grams, 2. Envelope covers containing (01) Gram Heroin each – 10 Covers, 3. Two-Wheelers Hero CD Deluxe Br. No. TS-11-EH-6828 – (01), 4. Mobile Phones- (02), 5. Sim Cards- (01), 6. Small Weighing Machine- (01), 7. Adhesive Tape (Plaster) – (01) All property w/Rs. 23,00,000/- (Twenty Three Lakhs)

The accused Mahesh @ Mahesh Saran, resident of Sainik Nagar, Ramakrishnapuram, Neredmet and native of Bheeyasar, Jodhpur, Rajasthan. He developed an acquaintance with one Samsuddin, a drug peddler residing at Chainpura (Vi), Lohawat, Phalodi district, Rajasthan State. Mahesh purchased 200 grams of Heroin from Samsuddin, for which he paid Rs. 1,00,000/- through the PhonePe payment platform.

On 10th January 2025, Mahesh arrived to Hyderabad by train and proceeded to stay at his friend Mahipal's residence in Sainik Nagar, RK Puram, Neredmet and informed Mahipal about the Heroin transaction, then the duo decided to sell drug to customers at a higher price. Mahesh employed ride-hailing services such as Porter, Rapido, and Uber to deliver heroin parcels to his customers.



Since his arrival in Hyderabad, Mahesh had been distributing heroin to various individuals, including PK Gotem @ Prakash, Suresh @ Manish Bishnoi, and Vinod @ Sopu Bishnoi. Based on orders received from a customer named Bajarang, Mahesh and his accomplices also sent Heroin parcels to Mukesh Kumar and Prakash Bishnoi. In an effort to conceal their activities, Mahesh and his associates used different methods, such as booking rides on Rapido, Ola, and Porter to deliver parcels at various locations far from their original address. Additionally, they used Mahesh's PhonePe scanner to receive payments from the customers. Efforts are efforts are afoot to identify the consumers and to apprehend the absconding source / main peddler.

The proactive efforts of the SOT LB Nagar Zone and Neredmet Police led to the successful interception of this drug trafficking operation, highlighting their continued commitment to combat illegal drug activities and ensuring the safety of the community.The Rachakonda Police are continuing their investigation into the network of suppliers and consumers involved in the illicit drug trade. Efforts are underway to identify and apprehend other individuals linked to the illegal trade. The police are also working to gather more intelligence on the suppliers in Rajasthan and their connections to drug peddling operations in Hyderabad.

The above arrests were made under the direct supervision of G. Sudheer Babu, IPS., Commissioner of Police, Rachakonda and the under guidance of K. Muralidhar, DCP, SOT, LB Nagar-Maheshwaram, SOT and Neredmet police personnel.

# Two drug peddlers transporting heroin in LPG valves held

PNS ■ HYDERABAD

The Rachakonda Police, in a joint operation by the Special Operations Team (SOT), LB Nagar Zone and Neredmet Police, apprehended two inter-state drug peddlers involved in smuggling heroin hidden in LPG gas cylinder valves. The operation led to the seizure of 190 grams of heroin, vehicles and other items valued at Rs 23 lakh.

Rachakonda Commissioner of Police G Sudheer Babu remarked, "Look at what individuals are ordering repeatedly," highlighting the growing sophistication of drug networks in disguising illegal activities.

The accused are identified as Mahesh Sarem (28), a gas repair worker from Jodhpur, Rajasthan, residing in Neredmet, Hyderabad and Mahipal (19), a gas mechanic from Jodhpur, residing in Neredmet, Hyderabad.

Both individuals were allegedly procuring heroin from Samsuddin, a drug peddler based in Rajasthan, and selling it in Hyderabad using ride-hailing services like Rapido, Ola, and Porter to transport parcels discreetly. Payments were received via digital platforms such as PhonePe.

"We have already interacted with the transport services but will once again conduct a meeting with them to create awareness on these drugs peddling," said CP Sudheer Babu.

The duo sourced heroin from Rajasthan for Rs 1 lakh and transported it to Hyderabad via train. Staying at Mahipal's residence, they distributed the drugs to local customers using ride-hailing services to evade detection. Parcels were delivered to locations far from their actual residence.

The police are actively investigating their network, including consumers and the absconding main supplier. Efforts are also underway to identify connections to other peddlers and suppliers in Rajasthan.

HYDERABAD

# Two peddlers arrested

The Rachakonda Police arrested two drug peddlers here on Friday. The arrested were identified as Mahesh (28) and Mahipal (19), native of Rajasthan. The police seized 190 gm of heroin and other material, all worth Rs 23 lakh from them. According to Rachakonda Police Commissioner, G Sudheer Babu, the suspects were procuring drugs from one Shamshuddin, a drug peddler from Rajasthan, and supplying it to local customers in the city. Recently, they procured 200 grams of heroin for Rs 1 lakh and were selling it at a much higher price in the city.

# DRUGS SUPPLIED IN GAS REGULATOR CARTONS, 2 HELD

**PRIYA RATHNAM I DC**
HYDERABAD, JAN. 17

After a patient watch, the Rachakonda police arrested two persons who were using cartons meant to carry gas stove regulators to transport drugs via bike taxis. The duo was arrested in Safilguda and police seized ₹23 lakh worth heroin weighing 193 grams from them.

Rachakonda police commissioner G. Sudheer Babu identified the duo as Mahesh Sarem, 28, and Mahipal, 19, natives of Rajasthan. They had been working as gas stove repair agents for five years.

Sudhir Babu said Mahesh procured heroin from one Samsuddin of Rajasthan and stored it at Mahipal's residence. Their peddling was entirely contact-less.

The duo was in the drug trade for a while, and three of their customers had been identified. "One of the consumers was frequently receiving these valves and he did not even have a gas stove," Sudheer Babu said.

# సిలిండర్ వాల్వ్‌లో డ్రగ్స్

### ఆన్‌లైన్ రైడ్ సర్వీస్‌ల ద్వారా సరఫరా

### రాజస్థాన్‌కు చెందిన ఇద్దరు డ్రగ్ స్మగ్లర్ల అరెస్ట్

### వివరాలు వెల్లడించిన రాచకొండ సీపీ సుధీర్‌బాబు




నేరేడ్‌మెట్‌లోని కమిషనరేట్ కార్యాలయంలో వివరాలు వెల్లడిస్తున్న రాచకొండ సీపీ సుధీర్‌బాబు

సిటీబ్యూరో, జనవరి 17(నమస్తే తెలంగాణ): గ్యాస్ సిలిండర్ వాల్వ్‌లో డ్రగ్స్ దాచి ఆన్‌లైన్ ట్రాన్స్‌పోర్టు సర్వీస్‌ల ద్వారా వాటిని సరఫరా చేస్తున్న అంతర్రాష్ట్ర డ్రగ్స్ ముఠాను రాచకొండ ఎస్‌ఓటీ పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ కేసుకు సంబంధించిన వివరాలిలా ఉన్నాయి. శుక్రవారం నేరేడ్‌మెట్‌లోని కమిషనరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాచకొండ సీపీ సుధీర్‌బాబు వెల్లడించారు. రాజస్థాన్, జోదాపూర్‌కు చెందిన మహేశ్ సరన్ గ్యాస్ రిపేర్ వర్క్స్ పనులు చేసుకుంటూ హైదరాబాద్ నేరేడ్‌మెట్‌లోని సైనిక్‌నగర్‌లో నివాసముంటున్నాడు. అతడికి రాజస్థాన్‌కు చెందిన డ్రగ్ పెడ్లర్ సముద్దీన్‌తో పరిచయం ఉంది. ఈ నేపథ్యంలో రాజస్థాన్‌లో డ్రగ్స్ కొని హైదరాబాద్‌లో వాటిని విక్రయించాలని ప్లాన్ చేశాడు. ఇందులో భాగంగా 200 గ్రాముల హెరాయిన్‌ను లక్ష రూపాయలకు సముద్దీన్ వద్ద నుంచి కొనుగోలు చేసి, ఈనెల 10వ తేదీన హైదరాబాద్‌కు వచ్చాడు. నేరేడ్‌మెట్‌లో నివాసముంటూ గ్యాస్ మెకానిక్‌గా పనిచేస్తున్న తన స్వస్థలానికి చెందిన స్నేహితుడు మహిపాల్‌కు ఈ విషయం చెప్పాడు. 200 గ్రాముల హెరాయిన్ ద్వారా ఎలాగైనా రూ.20లక్షలు సంపాదించాలని ఇద్దరు ప్లాన్ చేశారు. వీరికి మహేశ్ పోర్టర్, ర్యాపిడో, ఉబర్‌లలో పనిచేసిన అనుభవం ఉన్నది. దీంతో హెరాయిన్‌ను చిన్న చిన్న ప్యాకెట్లలో నింపి అవసరమైన వారికి ఆన్‌లైన్ రైడింగ్ సర్వీస్‌ల ద్వారా సరఫరా చేస్తున్నారు. దీనికి తోడు ఇద్దరు గ్యాస్ మెకానిక్‌లు కావడంతో కొత్తగా ఆలోచించి, గ్యాస్ స్టౌవ్‌కు ఉండే వాల్వ్‌ను ఓపెన్ చేసి దాని మధ్యలో హెరాయిన్ ప్యాకెట్లు ఫిక్స్ చేసి తిరిగి కవర్‌ను సీల్డ్ చేస్తారు. కస్టమర్లకు పంపించే సమయంలో వారి అడ్రస్‌కు గ్యాస్ వాల్వ్‌ను సరఫరా చేస్తారు.. ఎవరికీ దీనిపై అనుమానం రాకుండా కొత్త పంథాలో ఈ స్మగ్లింగ్ చేస్తున్నారు. పేమెంట్స్ కూడా జీపే, ఫోన్‌పేలలో తీసుకుంటున్నారు. విశ్వసనీయ సమాచారంతో ఎస్‌ఓటీ ఎల్బీనగర్ డీసీపీ మురళీధర్ నేతృత్వంలోని బృందం ఈ ముఠాను పట్టుకున్నది. విచారణలో పీకే గోటెమ్ అలియాస్ ప్రకాశ్, సురేశ్ అలియాస్ మనీష్ భిష్ణో, వినోద్ అలియాస్ సోపు భిష్ణో, బజరంగ్, మహేశ్, ముకేశ్‌కుమార్ తదితరులకు సరఫరా చేసినట్లు గుర్తించినట్లు పోలీసులు తెలిపారు. మహేశ్, మహిపాల్‌లను అరెస్ట్ చేసి ప్రధాన ఈ ముఠాలోని మరింత మంది కోసం గాలిస్తున్నామన్నారు. నిందితుల వద్ద నుంచి 190 గ్రాముల హెరాయిన్, రెండు బైక్‌లు, వేయింగ్ మిషన్లు తదితర వస్తువులు స్వాధీనం చేసుకున్నారు. వీటి విలువ రూ.23లక్షల వరకు ఉంటుందని పోలీసులు వెల్లడించారు. ఈ సందర్భంగా ఎస్‌ఓటీ పోలీసులను సీపీ అభినందించారు. డ్రగ్స్ దందాలు చేసే వారు కొత్త కొత్త పంథాలో తమ దందాను చేసేందుకు ప్రయత్నిస్తున్నారని, వాటిపై నిఘా పెట్టి ఎప్పటికప్పుడు ఛేదిస్తున్నామని సీపీ తెలిపారు. 2024వ సంవత్సరంలో రూ.88.34 కోట్ల విలువైన డ్రగ్స్ సీజ్ చేసినట్లు సీపీ వెల్లడించారు.

# గ్యాస్‌స్టవ్ వాల్వ్‌లో డ్రగ్స్ సరఫరా

- బైక్ ట్యాక్సీలో కొనుగోలుదారులకు చేరవేత
- ఇద్దరు నిందితుల అరెస్టు.. 190 గ్రాముల హెరాయిన్ స్వాధీనం



స్వాధీనం చేసుకున్న మాదకద్రవ్యాలను పరిశీలిస్తున్న సీపీ సుధీర్‌బాబు

**ఈనాడు, హైదరాబాద్:** రాజస్థాన్ నుంచి తక్కువ ధరకు హెరాయిన్ కొనుగోలు చేసి నగరంలో రెట్టింపు సొమ్ముకు విక్రయించి సొమ్ము చేసుకుంటున్న ఇద్దరు నిందితులను రాచకొండ ఎల్బీనగర్ ఎస్‌వోటీ, నేరెడ్‌మెట్ పోలీసులు అరెస్ట్ చేశారు. వారి నుంచి 190 గ్రాముల హెరాయిన్, ఓ ద్విచక్ర వాహనం, 2 ఫోన్లు, వెయింగ్‌మెషీన్ స్వాధీనం చేసుకున్నారు. వీటి విలువ రూ.23 లక్షలుంటుందని అంచనా వేశారు. రాచకొండ కమిషనరేట్‌లో శుక్రవారం ఎస్‌వోటీ డీసీపీ కె.మురళీధర్‌తో కలిసి సీపీ జి.సుధీర్‌బాబు వివరాలు వెల్లడించారు. రాజస్థాన్‌కు చెందిన మహేశ్ సారెం (28), మహిపాల్ (19) కుటుంబాలు నగరంలో స్థిరపడ్డాయి. వీరిద్దరూ గ్యాస్‌స్టవ్ మెకానిక్‌లు. మహేశ్ ఆర్‌కేపురంలో ఉంటున్నాడు. సంపాదన చాలక మాదకద్రవ్యాల స్మగ్లింగ్ ఎంచుకున్నాడు. సొంత రాష్ట్రంలోని స్మగ్లర్ల నుంచి తక్కువ ధరకు సింథటిక్ డ్రగ్స్ తెచ్చి నగరంలో విక్రయిస్తున్నాడు. తన కుటుంబ సభ్యులకు తెలియకూడదని డ్రగ్స్‌ను సైనిక్‌నగర్‌లో ఉండే మహిపాల్ ఇంట్లో పెట్టేవాడు. ఇద్దరూ గ్యాస్‌స్టవ్ మెకానిక్‌లు కావటంతో డ్రగ్స్‌ను స్టవ్ వాల్వ్‌ల్లో ఉంచి పోర్టర్, ర్యాపిడో, ఉబర్ రైడర్ల ద్వారా వినియోగదారులకు చేరవేసేవారు. మహేశ్ ఇటీవల రాజస్థాన్ వెళ్లి శంషుద్దీన్ నుంచి 200 గ్రాముల హెరాయిన్‌ను రూ.లక్షకు కొని ఈనెల 10న రైలులో వచ్చి వాటిని మహిపాల్ ఇంట్లో ఉంచాడు. దాన్ని రూ.23-25 లక్షలకు విక్రయించాలని ఒక్కో గ్రాము చొప్పున ప్యాకింగ్ చేశారు. తమ వద్దకు మరమ్మతుకు వచ్చిన గ్యాస్‌స్టవ్ వాల్వ్‌లో పెట్టి కవర్‌లో చుట్టి బైక్ రైడర్ల ద్వారా కొనుగోలుదారులకు పంపిస్తున్నారు. నగర వినియోగదారులను పోలీసులు గుర్తించారు. 2024లో రూ.88,33,98,505 విలువైన మాదకద్రవ్యాలు స్వాధీనం చేసుకున్నట్లు సీపీ సుధీర్‌బాబు తెలిపారు.

# గ్యాస్ సిలిండర్ వాల్వ్‌ల్లో డ్రగ్స్

## ఓలా, ఉబెర్, ర్యాపిడో బైకులపై సప్లై.. రాజస్థాన్ గ్యాంగ్ పన్నాగం

**హైదరాబాద్, వెలుగు:** డ్రగ్స్ సప్లయర్లు తెలివిమీరారు. పోలీసులకు చిక్కకుండా గ్యాస్ పైప్స్, వాల్వ్‌ల్లో డ్రగ్స్ ప్యాక్ చేసి సప్లయ్ చేస్తున్నారు. కస్టమర్ల లొకేషన్‌కు ఓలా, ఉబెర్, ర్యాపిడో బైకులపై డెలివరీ చేస్తున్నారు. గత కొంతకాలంగా ఇలా డ్రగ్స్ సప్లయ్ చేస్తున్న అంతర్రాష్ట్ర ముఠాను ఎల్బీనగర్ ఎస్ఓటీ పోలీసులు గురువారం అరెస్టు చేశారు. నిందితులను రాజస్థాన్‌కు చెందిన వారిగా గుర్తించారు. వారి వద్ద నుంచి 190 గ్రాముల హెరాయిన్, 10 ఎన్వలప్ కవర్లు, బైక్, రెండు మొబైల్ ఫోన్స్, వెయింగ్ మెషీన్ స్వాధీనం చేసుకున్నారు. వాటి విలువ రూ.23 లక్షలుగా అంచనా వేశారు. ఈ గ్యాంగ్ వివరాలను రాచకొండ సీపీ సుధీర్‌బాబు శుక్రవారం వెల్లడించారు. రాజస్థాన్‌లోని జోధ్‌పూర్‌కు చెందిన మహేశ్ (28), మహిపాల్ (19) కొంతకాలంగా నేరెడ్‌మెట్ ఆర్‌కేపురంలోని సైనిక్ నగర్‌లో నివాసం ఉంటున్నారు. మహేశ్, మహిపాల్ ఇద్దరూ గ్యాస్ మెకానిక్‌లుగా పనిచేస్తున్నారు. ఈజీ మనీ కోసం ఇద్దరూ హెరాయిన్ సప్లయ్ చేసేందుకు ప్లాన్ చేశారు. ఇందుకోసం రాజస్థాన్ లోని ఫలోడికి




చెందిన శంషుద్దీన్ అనే డ్రగ్స్ పెడ్లర్ వద్ద హెరాయిన్ కొనుగోలు చేశారు. ఇలా సేకరించిన హెరాయిన్‌ను హైదరాబాద్‌కు తరలించి కస్టమర్లకు సప్లయ్ చేస్తున్నారు. రెగ్యులర్ కస్టమర్లకు ఆర్డర్లపై డెలివరీ చేస్తున్నారు. పోలీసులకు చిక్కకుండా ఎన్వలప్ కవర్లు, గ్యాస్ సిలిండర్ వాల్వ్‌ల్లో ప్యాక్ చేసి డెలివరీ చేస్తున్నారు. ఓలా, ఉబెర్ సహా ఇతర క్యాబ్‌ల ద్వారా కస్టమర్ల లొకేషన్లకు చేరవేస్తున్నారు. ఒక్కో సిలిండర్ వాల్వ్‌లో 5 గ్రాముల వరకు డ్రగ్స్ నింపుతున్నారు.

**రాజస్థాన్ నుంచి హెరాయిన్ స్మగ్లింగ్**

కొంతకాలంగా రెగ్యులర్ కస్టమర్లకు పలుమార్లు హెరాయిన్ సహా వివిధ రకాల డ్రగ్స్‌ను మహేశ్, మహిపాల్ విక్రయించారు. మహేశ్ గత నెల రాజస్థాన్ వెళ్లాడు. శంషుద్దీన్ వద్ద 200 గ్రాముల హెరాయిన్ కొనుగోలు చేశాడు. ఇందుకు రూ.లక్షను ఫోన్ పేలో చెల్లించాడు. ఈనెల 10న హైదరాబాద్ వచ్చాడు. మహిపాల్ ఇంట్లో షెల్టర్ తీసుకున్నాడు. ఇద్దరూ కలిసి హెరాయిన్ అమ్మేందుకు ప్లాన్ చేశారు. నేరెడ్‌మెట్ సహా ఎల్బీనగర్ పరిసర ప్రాంతాల్లోని పీకే గౌతమ్ అలియాస్ ప్రకాశ్, సురేష్, మనీశ్ బిష్ణోయ్, వినోద్ సహా మరికొంత మంది కస్టమర్లకు డ్రగ్స్ సప్లయ్ చేశారు. ఈ గ్యాంగ్‌పై సమాచారం అందుకున్న ఎల్బీనగర్ ఎస్ఓటీ పోలీసులు.. మహేశ్ గ్యాంగ్‌పై నిఘా పెట్టారు. ఇన్‌స్పెక్టర్ భాస్కర్‌రెడ్డి టీమ్ నేరెడ్‌మెట్ పోలీసుల సహకారంతో మహేశ్, మహిపాల్‌ను గురువారం సాయంత్రం అరెస్టు చేసింది. పోలీసులు వీరి వద్ద నుంచి 190 గ్రాముల హెరాయిన్ స్వాధీనం చేసుకున్నారు.

# అంతర్ రాష్ట్ర డ్రగ్స్ ముఠా అరెస్ట్




## ● 190 గ్రాముల హెరాయిన్ స్వాధీనం

**మల్కాజిగిరి, జనవరి 17 (జనంసాక్షి) :** అంతర్రాష్ట్ర డ్రగ్స్ ముఠాలను నేరేడ్ మెట్ పోలీసుల సహకారంతో ఎల్బీనగర్ ఎస్ఓటీ పోలీసులు ఇద్దరు నిందితులను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారని రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు నేరేడ్ మెట్ లోని కమిషనర్ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి వివరాలు వెల్లడించారు. రాజస్థాన్ రాష్ట్రానికి చెందిన ఇద్దరు వ్యక్తులు మహేష్ (28) మహిపాల్(19) రామకృష్ణాపురంలోని సైనిక్ నగర్ లో ఒక ఇంటిని అద్దెకు తీసుకొని నివాసం ఉంటున్నారు. రాజస్థాన్‌లో నివాసం ఉంటున్న డ్రగ్స్ విక్రత సంసుద్దీన్‌తో మహేష్ పరిచయం పెంచుకొని అతనితో 200 గ్రాముల



హెరాయిన్ కొని ఫోన్ పే ద్వారా లక్ష రూపాయలను అతని అకౌంట్‌కు ట్రాన్స్ఫర్ చేశారు.రాజస్థాన్ నుండి హెరాయిన్ తీసుకొని రైలులో ప్రయాణించి నే రెడ్ మెట్ లోని సైనిక్ నగర్ లో నివాసం ఉంటున్న అతని స్నేహితుడు మహిపాల్ దగ్గరికి వెళ్ళాడు. ఇద్దరు కలిసి ఎక్కువ దొరకు అమ్మాలని నిర్ణయించుకుని కస్టమర్ల గురించి వెతకడం ప్రారంభించారు. విశ్వాసనీయ సమాచారం మేరకు వారు నివాసముంటున్న ఇంటిపై దాడి చేసి వారి నుంచి 190 గ్రాముల హెరాయిన్,రెండు ద్విచక్ర వాహనాలు, రెండు సెల్ ఫోన్లు,వేయింగ్ మిషన్ స్వాధీనం చేసుకున్నామని వీటి విలువ 23 లక్షల ఉంటుందని తెలిపారు. సంసుద్దీన్‌ను పట్టుకోవడానికి ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశామని తెలిపారు.



మాట్లాడుతున్న సీపీ సుధీర్‌బాబు, పక్కన ఇతర పోలీస్ అధికారులు

# గ్యాస్ రిపేర్ ముసుగున డ్రగ్స్ దందా..

- ఇద్దరి అరెస్ట్
- రూ.23 లక్షల విలువ గల సొత్తు స్వాధీనం

**నేరేడ్‌మెట్, జనవరి 17 (ఆంధ్రజ్యోతి):** గ్యాస్ రిపేర్ పని పేరుతో డ్రగ్స్ దందా సాగిస్తున్న అంతరాష్ట్ర నిందితులను రాచకొండ పోలీసులు అరెస్టు చేశారు. శుక్రవారం నేరేడ్‌మెట్‌లోని రాచకొండ కమిషనరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో సీపీ సుధీర్ బాబు దీనికి సంబంధించిన వివరాలను వెల్లడించారు. రాజస్థాన్‌కు చెందిన మహేష్ అలియాస్ మహేష్ సరెమ్(28), మహిపాల్(19) నేరేడ్‌మెట్‌లోని సైనిక్‌నగర్‌లో ఉంటున్నారు. ఇద్దరూ గ్యాస్ రిపేర్ పనులు చేస్తుంటారు. వారు రాజస్థాన్ నుంచి హెరాయిన్ తీసుకొచ్చి నగరంలోని వివిధ ప్రాంతాల్లో విక్రయిస్తున్నారు. ఈ నెల 10న రాజస్థాన్ నుంచి 200 గ్రాముల హెరాయిన్ తీసుకొచ్చిన మహేశ్ మహిపాల్‌తో కలిసి విక్రయిస్తున్నాడు. గ్యాస్ రిపేర్‌కు ఉపయోగించే పరికరాలకు సంబంధించిన ప్యాకెట్లల్లో డ్రగ్స్ పెట్టి సరఫరా చేస్తున్నారు. ఈ క్రమంలో విశ్వసనీయ సమాచారం అందుకున్న ఎల్‌బీనగర్ మహేశ్వరం ఎస్ఓటీ పోలీసులు నేరేడ్‌మెట్ పోలీసుల సహకారంతో వారిని నేరేడ్‌మెట్‌లో అదుపులోకి తీసుకున్నారు. నిందితుల వద్ద ఉన్న 190 గ్రాములు హెరాయిన్, ఒక్కొక్క గ్రామున్న పది ప్యాకెట్లు, ఓ బైక్, రెండు మొబైల్ ఫోన్లు, చిన్న వేయింగ్ మెషీన్, ఒక ప్లాస్టర్ సహా మొత్తం రూ.23 లక్షలు విలువ గల సొత్తును స్వాధీనం చేసుకున్నారు. రాచకొండ కమిషనరేట్ పరిధిలో ఇప్పటి వరకు రూ.88.33 కోట్ల విలువ గల డ్రగ్స్‌ను సీజ్ చేశామని సీపీ సుధీర్‌బాబు వెల్లడించారు. డ్రగ్స్ అమ్మకాల ప్రధాన సూత్రధారి పరారీలో ఉన్నాడని, త్వరలోనే పట్టుకుంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎల్‌బీనగర్ మహేశ్వరం ఎస్ఓటీ డీసీపీ కటుకం మురళీధర్, నేరేడ్‌మెట్ సీఐ సందీప్ కుమార్, ఎస్ఓటీ, నేరేడ్‌మెట్ ఎస్ఐలు, పోలీసులు పాల్గొన్నారు.

### దోమలగూడలో గంజాయి విక్రేతలు..

**ముషీరాబాద్, జనవరి 17 (ఆంధ్రజ్యోతి):** గంజాయి విక్రయిస్తున్న ఇద్దరిని ఎక్సైజ్ ఎస్టీఎఫ్ పోలీసులు పట్టుకున్నారు. ముషీరాబాద్ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని దోమలగూడ దోబీఘాట్‌లో ఇద్దరు వ్యక్తులు బైక్‌పై వచ్చి వినియోగదారులకు గంజాయి విక్రయించేందుకు వేచి ఉన్నారు. సమాచారం అందుకున్న ఎస్టీఎఫ్ పోలీసులు అక్కడకు చేరుకుని నిందితులను అదుపులోకి తీసుకున్నారు. ఒకరు మౌలాలికి చెందిన యశ్వంత్‌గా, మరొకరు రామాంతాపూర్‌కు చెందిన సీహెచ్ వంశీకృష్ణగా పోలీసులు గుర్తించారు. నిందితుల వద్ద ఉన్న కిలో గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు ఎస్టీఎఫ్ ఎస్సై జ్యోతి తెలిపారు.

# అంతర్రాష్ట్ర డ్రగ్స్ సరఫరా ముఠా అరెస్ట్




అల్వాల్: మాదక ద్రవ్యాలు సరఫరా చేస్తున్న అంతర్రాష్ట్ర ముఠాను రాచకొండ పోలీసులు అరెస్ట్ చేశారు. వారి నుంచి భారీగా మాదక ద్రవ్యాలను స్వాధీనం చేసుకున్నారు. శుక్రవారం రాచకొండ కమిషనరేట్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కమిషనర్ జి.సుధీర్‌బాబు వివరాలు వెల్లడించారు. రాజస్థాన్ రాష్ట్రం, జోధ్‌పూర్‌కు చెందిన మహేష్ నేరేడ్‌మెట్ ప్రాంతంలో ఉంటూ చెందిన గ్యాస్ రిపేరీ పనులు చేసేవాడు. అతడికి జోధ్‌పూర్‌కు చెందిన డ్రగ్స్ వ్యాపారి షంసుద్దీన్‌తో పరిచయం ఏర్పడింది. ఈ నేపథ్యంలో అతను ఈ నెల 10న రూ. లక్ష చెల్లించి 200 గ్రాముల హెరాయిన్ కొనుగోలు చేసి రైలులో నగరానికి తీసుకొని వచ్చాడు. సరుకును ఆర్‌కెపురంలోని తన స్నేహితుడు మహిపాల్ నివాసంలో దాచిన అతను స్నేహితుల ద్వారా తెలిసిన వారికి విక్రయిస్తున్నాడు. వినియోగదారుల నుంచి ఫోన్ పే ద్వారా డబ్బులు తీసుకుని ర్యాపిడో తదితర యాప్‌ల ద్వారా సరఫరా చేస్తున్నాడు. దీనిపై సమాచారం అందడంతో ఎల్బీనగర్ ఎస్‌ఓటీ పోలీసులు, నేరేడ్‌మెట్ పోలీసులు సంయుక్తంగా దాడి చేసి నిందితులను అరెస్ట్ చేశారు. వారి నుంచి 190 గ్రాముల హెరాయిన్, ఒక బైక్, రెండు మొబైల్ ఫోన్లు, ఒక సిమ్‌కార్డు, తూకం వేసే యంత్రాన్ని స్వాధీనం చేసుకున్నారు. నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించిన పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.




# డ్రగ్స్ విక్రయిస్తున్న ఇద్దరి అరెస్టు

- 190 గ్రాముల హెరాయిన్, బైక్, మొబైల్ ఫోన్లు స్వాధీనం
- వివరాలు వెల్లడించిన రాచకొండ సిపి సుధీర్‌బాబు

**మన తెలంగాణ/సిటీ బ్యూరో:** డ్రగ్స్ విక్రయిస్తున్న ఇద్దరు యువకులను ఎల్‌బి నగర్ పోలీసులు అరెస్టు చేశారు. ఇద్దరు నిందితుల వద్ద నుంచి 190 గ్రాములు, పది కవర్లు, బైక్, రెండు మొబైల్ ఫోన్లు, సిమ్ కార్డులు, వేయింగ్ మిషన్, ప్లాస్టిక్ స్టిక్ స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న వాటి విలువ రూ.23లక్షలు ఉంటుంది. నేరెడ్‌మెట్‌లోని రాచకొండ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సిపి సుధీర్‌బాబు వివరాలు వెల్లడించారు. రాజస్థాన్ రాష్ట్రం, జోద్‌పూర్, భీయాసార్‌కు చెందిన మహేష్ అలియాస్ మహేష్ సరేమ్ నేరెడ్‌మెట్‌లోని కృష్ణపురంలో ఉంటూ గ్యాస్ రిపేరింగ్ పనిచేస్తున్నాడు. రాజస్థాన్‌కు చెందిన ఇద్దరు నిందితులు నేరెడ్‌మెట్‌లో స్థిరపడ్డారు. రాజస్థాన్‌కు చెందిన శంషుద్దీన్ అనే డ్రగ్ పెడ్లర్ నుంచి నిందితులు డ్రగ్స్ కొనుగోలు చేసి, నగరానికి తీసుకుని వచ్చి అధిక ధరలకు విక్రయిస్తున్నారు. ఓలా, ర్యాపిడో, ఉబర్ తదితరాల ద్వారా డ్రగ్స్‌ను డెలివరీ చేసి ఆన్‌లైన్ ద్వారా డబ్బులు తీసుకుంటున్నారు. నిందితులు గ్యాస్ సిలిండర్ రిపేర్లు చేస్తుండడంతో వాటికి సంబంధించిన పరికరాల్లో డ్రగ్స్‌ను పెట్టి డెలివరీ చేస్తున్నారు. 2024 నుంచి ఇప్పటి వరకు రాచకొండ కమిషనరేట్ పరిధిలో రూ. 88 కోట్ల విలువైన డ్రగ్స్ సీజ్ చేశామని సిపి తెలిపారు.

వార్త

18 Jan 2025 - Page 7




మాదకద్రవ్యాలను పరిశీలిస్తున్న రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్‌బాబు

# డ్రగ్స్ మాఫియాపై పోలీసుల ఉక్కుపాదం

## గ్యాస్ వ్యాపారం ముసుగులో హెరాయిన్, డ్రగ్స్ సరఫరా.. ముఠా సభ్యుల అరెస్టు

**హైదరాబాద్ (నేరేడ్‌మెట్), జనవరి 17, ప్రభాతవార్త :** రాచకొండ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని సైనిక్‌పురిలో గ్యాస్ వ్యాపారం ముసుగులో మాదక ద్రవ్యాలను సరఫరా చేస్తున్న ముఠా సభ్యులను రాచకొండ పోలీసులు అరెస్టు చేశారు. గ్యాస్ విడిభాగాల తయారీ పేరుతో ఓలా, ర్యాపిడో, ఉబర్ వంటి రవాణా సేవలను వినియోగిస్తూ అక్రమంగా డ్రగ్స్‌ను అందిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులను, పోకిరిలనే టార్గెట్ గా చేస్తూ వారికి డ్రగ్స్ ను అలవాటు చేసే విధంగా ఆసక్తి కల్పిస్తున్నట్లు నిర్ధారించారు. రాచకొండ పోలీస్ కమిషనరేట్ పరిధిలో గత సంవత్సరం నుండి 88 లక్షల 33 వేల రూపాయల విలువైన మాదక ద్రవ్యాలను స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. వీటిలో 24 37 కిలోల గంజాయి, 2007 గ్రాముల ఎండి ఎంఏ, 23 గ్రాముల హెరాయిన్, 96 కిలోల పాపిస్త్రా, 27 కిలోల హాషిఫ్ ఆయిల్, నాలుగు కిలోల ఓషియం స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. డ్రగ్స్ ను వినియోగించే వారిని కొత్త కొత్త పద్ధతుల ద్వారా ఆకర్షించి మత్తుకు బానిసలను చేసే విధంగా వారిని ప్రేరేపించడం జరుగుతుందన్నారు. డ్రగ్స్ సరఫరాకు ఇటువంటి ఇబ్బంది కలగకుండా ఓలా, ఉబర్, ర్యాపిడో వంటి సులువైన మార్గాలను ఎంచుకొని మదక ద్రవ్యాలను సులభంగా డ్రగ్స్ పెడరర్లకు చేరవేస్తున్నారు. రాచకొండ పోలీస్ కమిషనరేట్ పరిధిలో మాదకద్రవ్యాల నిర్మూలనకు కఠినమైన చర్యలను తీసుకుంటున్నట్లు ఆయన అన్నారు. కమిషనరేట్ పరిధిలో మాదకద్రవ్యాల నిర్మూలన కొరకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. డ్రగ్ మాఫియా లకు చెక్ పెడుతూ నగరంలో శాంతి భద్రతల పరిరక్షణ కొరకు పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నామని ఆయన అన్నారు.



# అంతర్రాష్ట్ర డ్రగ్స్ ముఠా అరెస్ట్

## రాచకొండ సీపీ సుధీర్ బాబు

**ముద్ర, మల్కాజిగిరి :** అంతరాష్ట్ర డ్రగ్స్ పెడ్లర్స్ నుంచి సుమారు 23 లక్షల విలువ చేసే 190 గ్రాముల హెరాయిన్ డ్రగ్స్ తో పాటు మొబైల్ ఫోన్, టూవీలర్ వెహికల్ స్వాధీనం చేసుకున్నట్లు రాచకొండ సీపీ సుధీర్ బాబు తెలిపారు. శుక్రవారం నేరేడ్మెట్ లోని సీపీ కార్యాలయంలో ఎల్బీనగర్ ఎస్ఓటీ డీసీపీ మురళీధర్ తో కలిసి సీపీ వివరాలు వెల్లడించారు. రాజస్థాన్ రాష్ట్రానికి చెందిన మహేష్ శరణ్(28) నేరేడ్మెట్ ప్రాంతంలో ఉంటూ గ్యాస్ స్టవ్ రిపేరింగ్ పనులు చేసేవాడు. సైనిక్‌పూర్ ప్రాంతంలో ఉండే మహిపాల్ తో స్నేహం ఏర్పడింది. గత కొద్ది రోజులుగా ఇతర ప్రాంతాల నుంచి డ్రగ్స్ తీసుకువచ్చి హైదరాబాదులో అవసరమైన వినియోదారులకు సరఫరా చేయడం మొదలు పెట్టారు. మహేష్ శరణ్ రాజస్థాన్ రాష్ట్రం, ఫలోడి జిల్లా, లోహవత్, చైన్‌పురాలో నివాసముంటున్న మాదక ద్రవ్యాల వ్యాపారి శంసుద్దీన్‌తో పరిచయం పెంచుకున్నాడు. శంసుద్దీన్ నుంచి 200 గ్రాముల హెరాయిన్ కొనుగోలు చేసిన మహేష్, దానికి ఫోన్ పే ద్వారా రూ.లక్ష చెల్లించాడు. 10 జనవరి 2025న, మహేష్ రైలులో హైదరాబాద్‌కు వచ్చి, సైనిక్ నగర్, ఆర్‌కె పురం, నేరేడ్‌మెట్‌లోని తన స్నేహితుడు మహిపాల్ నివాసంలో బస చేసి, హెరాయిన్ లావాదేవీ గురించి మహిపాల్‌కి తెలియజేశాడని, ఆపై ఇద్దరూ ఎక్కువ ధరకు కస్టమర్‌లకు డ్రగ్ విక్రయించాలని నిర్ణయించుకున్నారు. మహేష్ తన కస్టమర్లకు హెరాయిన్ పొట్లాలను డెలివరీ చేయడానికి పోర్టర్, రాపిడో , ఉబర్ వంటి రైడ్‌హెయిలింగ్ సేవలను ఉపయోగించాడు. హైదరాబాద్ వచ్చినప్పటి నుండి, మహేష్ పితి గోటెం, ప్రకాష్, సురేష్, మనీష్ బిష్ణోయ్, వినోద్, సోపు బిష్ణోయ్‌లతో సహా పలు వ్యక్తులకు హెరాయిన్ పంపిణీ చేశారు. బజరంగ్ అనే కస్టమర్ నుండి వచ్చిన ఆర్డర్ల ఆధారంగా, మహేష్ అతని సహచరులు కూడా ముఖేష్ కుమార్, ప్రకాష్ బిష్ణోయ్‌లకు హెరాయిన్ పార్శిల్స్ పంపారు. వారి కార్యకలాపాలను దాచిపెట్టే ప్రయత్నంలో, మహేష్ అతని సహచరులు వారి అసలు చిరునామాకు దూరంగా ఉన్న వివిధ ప్రదేశాలలో పార్శిల్‌లను డెలివరీ చేయడానికి ఓలా, రాపిడో, పోర్టర్‌లలో రైడ్‌లను బుక్ చేసుకోవడం వంటి విభిన్న పద్ధతులను ఉపయోగించారు. అదనంగా, వారు కస్టమర్ల నుండి చెల్లింపులను స్వీకరించడానికి మహేష్ ఫోన్‌పే స్కానర్‌ను ఉపయోగించారని సీపీ తెలిపారు. నిందితులపై కేసు నమోదు చేసి నేరేడ్మెట్ పోలీసులు రిమాండ్ కు తరలించారు. ఈ సమావేశంలో నేరేడ్ మెట్ సీఐ సందీప్ కుమార్, ఎస్ఓటీ సీఐ భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు.